నమస్తే తెలంగాణ | DISTRICT SUPPLEMENT

# ఖమ్మం

మంగళవారం 17 అక్టోబర్ 2023 | TUESDAY, OCTOBER 17, 2023 | KHAMMAM | పేజీలు PAGES : 12


## ఖగ వాహిని.. మోహినీ
## జయ జయహే సంతానలక్ష్మి

- భద్రాద్రి రామాలయంలో కొనసాగుతున్న దేవీ నవరాత్రోత్సవాలు
- చిత్రకూట మండపంలో సంక్షేప రామాయణ హోమం
- గోత్ర, నామాలతో అర్చన చేయించుకునేందుకు భక్తులకు అవకాశం

8వ పేజీలో



సంతానలక్ష్మిగా దర్శనమిస్తున్న లక్ష్మీతాయారమ్మ



కొత్తగూడెం కాంగ్రెస్ టికెట్ మాజీ ఎమ్మెల్సీ పోట్ల నాగేశ్వరరావుకు ఇవ్వాలని కాంగ్రెస్ నాయకుల నిరసన



# హస్తంలో అసంతృప్తి జ్వాలలు

## ఉమ్మడి జిల్లా కాంగ్రెస్ పార్టీలో ముసలం

- ఎమ్మెల్యే సీట్ల కేటాయింపుల్లో భగ్గుమంటున్న అంతర్గత కలహాలు
- ఒక్కొక్కటిగా బయటపడుతున్న లుకలుకలు
- తాజాగా 'కొత్తగూడెం'లో బయటపడిన విభేదాలు
- 'ఎడవల్లి', 'పోట్ల' అనుచరులు.. ఢీ.. అంటే ఢీ..
- వేర్వేరు శిబిరాలుగా విడిపోయి నిరసనలు
- తలలు పట్టుకుంటున్న కిందిస్థాయి నాయకులు

వివరాలు 08లో..

ఉమ్మడి ఖమ్మం జిల్లా కాంగ్రెస్ 'హస్త'వ్యస్తమవుతున్నది.. అంతర్గత కుమ్ములాటలతో పార్టీ తన మనుగడను సమాప్తం చేసుకునే పరిస్థితి కనిపిస్తున్నది.. 'నాలుగు వర్గాలు.. ఎనిమిది నిరసనలు' అన్న నినాదంతో కేడర్ ముందుకు వెళ్తున్నట్లు స్పష్టమవుతున్నది.. అసెంబ్లీ ఎన్నికల షెడ్యూలు విడుదలైన నేపథ్యంలో ప్రతి చోటా బడా నేత 'ఎమ్మెల్యే టికెట్ నాదంటే నాది..' అంటూ ప్రచారం చేసుకుంటున్నారు.. పార్టీలో సుదీర్ఘ కాలం పనిచేసినా తమకు గుర్తింపు లేదని ఒక వర్గం వాపోతుంటే.. మరోవర్గం కొత్తగా పార్టీలో చేరిన వారికి అధిష్ఠానం ప్రాధాన్యం ఇస్తున్నదని పెదవి విరుస్తున్నారు.. ఇదే కోవలో సోమవారం కొత్తగూడెం కేంద్రంగా రెండు వర్గాల మధ్య విభేదాలు బట్టబయలయ్యాయి. ఎడవల్లి కృష్ణకు సంబంధించిన ఓ అనుచరుడు సెల్‌టవర్ ఎక్కి 'ఎడవల్లి'కి పార్టీ టికెట్ ఇవ్వాలని డిమాండ్ చేశాడు. మరోవైపు పోట్ల నాగేశ్వరరావుకు సీటు ఇవ్వాలని తన వర్గీయులు ప్లకార్డులు ప్రదర్శించారు. దీంతో ఏం చేయాలో తెలియక కార్యకర్తలు, నాయకులు తలలు పట్టుకుంటున్నారు.. మొత్తానికి కాంగ్రెస్ పార్టీ మునిగే పడవేనని రాజకీయ విశ్లేషకులు పేర్కొంటున్నారు.

*- ఖమ్మం, అక్టోబర్ 16 (నమస్తే తెలంగాణ ప్రతినిధి)*

- కాంగ్రెసోళ్లకు ఢిల్లీ ప్రభువులు హైకమాండ్
- బీఆర్ఎస్ మ్యానిఫెస్టోపై రేవంత్‌రెడ్డి వ్యాఖ్యలు అవివేకం
- మధిర ఎమ్మెల్యే భట్టి విక్రమార్కకు ప్రజాసంక్షేమం పట్టదు
- వచ్చే ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థి లింగాలను ప్రజలు గెలిపించాలి
- రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్
- మధిరలో పార్టీ నియోజకవర్గ విస్తృత స్థాయి సమావేశం

# బీఆర్ఎస్‌కు ప్రజలే హైకమాండ్



సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్, పక్కన ఎంపీ నామా నాగేశ్వరరావు, లింగాల కమల్‌రాజు, కూరాకుల నాగభూషణం

'వలస పాలకుల పాలనలో ప్రజలు దుర్భర పరిస్థితులు ఎదుర్కొన్నారు. మధిర నుంచి ఎమ్మెల్యేగా గెలిచిన భట్టి విక్రమార్క ప్రజల బాగోగులను పట్టించుకోలేదు. కానీ.. లింగాల కమల్‌రాజు ఒకవైపు జడ్పీ చైర్మన్‌గా బాధ్యతలు నిర్వర్తిస్తూనే.. మరోవైపు నియోజకవర్గ అభివృద్ధి కోసం పని చేశారు. కాంగ్రెసోళ్లకు ఢిల్లీ ప్రభువులు హైకమాండ్ అయితే.. బీఆర్ఎస్‌కు ప్రజలే హైకమాండ్' అని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ అన్నారు. మధిరలో సోమవారం నిర్వహించిన పార్టీ జోనల్ స్థాయి బూత్ కమిటీ సమావేశంలో మంత్రి పాల్గొని మాట్లాడారు.

*– మధిర, అక్టోబర్ 16*

8వ పేజీలో



సమావేశానికి హాజరైన బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు